క్లుప్తంగా

8న ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు

జగ్గయ్యపేట: మండలంలోని రావిరాల గ్రామంలో ఈ నెల 8న ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు జరుగుతుందని విజయవాడ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. మండలంలోని జయంతిపురంలోని రామ్‌కో సిమెంట్స్ కర్మాగారానికి చెందిన మైన్స్‌ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మైన్స్‌కు పెంపుదలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు ఆ రోజు ఉదయం 11 గంటలకు జరుగుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

పెనుగంచిప్రోలు: రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలైన ఘటన స్థానిక మునేరు కాజ్‌వేపై చోటు శుక్రవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. గంపలగూడెం మండలం చింతలనర్వ గ్రామానికి చెందిన గద్దల సీతమ్మ తన కుమారుడు బైక్‌పై గ్రామంలోని శ్రీతిరుపతమ్మవారి దర్శనానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో బైక్ అదుపు తప్పి కింద పడటంతో సీతమ్మ తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో వైద్యం కోసం విజయవాడ తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీఆర్‌ఏ నియామకం

నందిగామ: మండలంలోని లచ్చపాలెం గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పనిచేస్తున్న బింగి గోపికృష్ణ ఇటీవల మృతి చెందగా అతని భార్య పార్వతిని కారుణ్య నియామకం ద్వారా వీఆర్‌ఏగా నియమించారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ నరసింహారావు నియామక పత్రాలను అందజేశారు. పార్వతిని లచ్చపాలెం గ్రామ రెవెన్యూ సహాయకురాలుగా నియమించినట్లు తెలిపారు.

అభివృద్ధి చూడలేకపోతున్న టీడీపీ నేతలు

నూజివీడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను టీడీపీ నాయకులు కళ్లుండి కూడా చూడలేకపోతున్నారని రాష్ట్ర హిస్టరీ అకాడమి డైరెక్టర్ పెదగర్ల స్వరూపరాణి పేర్కొన్నారు. నూజివీడులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు కౌన్సిలర్లతో కలిసి ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే పురోగతి నెలకొందన్నారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటీఎంలా మార్చుకున్నాడని స్వయనా ప్రధాని నరేంద్రమోదీనే పేర్కొన్నారన్నారు. అలాగే టిడ్కో ఇళ్ల పేరుతో పేదలను అప్పులపాలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.500 చెల్లించి ప్లాట్లు పొందిన వారికి రుణాన్ని మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు వద్దకు ఇతర పార్టీల వారు వచ్చినా పనిచేసి పెట్టి పంపించే వ్యక్తిత్వం కలిగిన వారని, ఆ విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసినా కొందరు టీడీపీ మహిళా నాయకులకు తెలియకపోవడం వారి అజ్ఞానానికి నిదర్శమన్నారు. ఎన్నికలు దగ్గరకొచ్చేసరికి టీడీపీ నాయకులకు ప్రజలు గుర్తుకువచ్చారని, ఈ నాలుగు సంవత్సరాలుగా ఎక్కడ ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల కోటమ్మ, కౌన్సిలర్లు గాదెరెడ్డి శ్రీలత, కళ్లేపల్లి ప్రియాంక, ఆర్.సుజాత, మాజీ కౌన్సిలర్ మద్దాల రూత్‌మెర్సీ పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి పాడి గేదె మృతి

చాట్రాయి: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన ఇది. మండలంలోని చిన్నంపేట గ్రామానికి చెందిన చింతా ఏసు పాడి గేదె శుక్రవారం మేత మేస్తూ వెళ్తుండగా కోటపాడు రోడ్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్ తగలడంతో షాక్‌కు గురై మృతి చెందింది. దీంతో సుమారు రూ.60 వేలు నష్టపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

రెండు ట్రాక్టర్ల సీజ్

గంపలగూడెం: నిబంధనలకు విరుద్ధంగా కట్టలేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై ఎస్సై రాంబాబు శుక్రవారం దాడిచేశారు. కనుమూరు రేవులో రెండు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా లోడ్ చేసుకుంటుంగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

వర్షపు నీరు తరలింపునకు చర్యలు

ఇబ్రహీంపట్నం: స్థానిక ప్రసాద్ నగర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు నిలిచిన నీటిని మళ్లించేందుకు కొండపల్లి మున్సిపాలిటీ, వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం చర్యలు చేపట్టారు. సమీపంలో ఉన్న హైవే స్థలంలో నిర్మాణాలు చేపట్టడం వలనే నీటి నిల్వలు ఉన్నాయని భావించి సదరు కాంట్రాక్టర్‌తో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చర్చించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు చేపట్టిన వర్షపు నీరు తరలింపు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, లంకే అంకమోహనరావు, నల్లమోతు ప్రసన్న బోస్, ప్రకాశ్, దయాకర్, పండు, విఠల్‌రావు, మేడా రాధ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఉదయభాను
- 2వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



పథకాలను వివరిస్తూ, సమస్యలను తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని 1వ సచివాలయం పరిధిలోని 2వ వార్డు కాకానినగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉదయభాను వివిధ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సీఎం జగన్ పేదల పక్షపాతి అని, పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. వైద్య సేవల కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదని పట్టణాల్లో అర్బన్ హెల్త్ సెంటర్లు, గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటుచేశామని, ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి వలనే నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు నీరాజనాలు పడుతున్నారని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్లు కౌలగాని రాము, వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రావు, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, సచివాలయం కన్వీనర్ వేల్పుల పద్మావతి, న్యాయవాది లక్ష్మీనారాయణ, నాయకులు తన్నీరు నాగేంద్ర, కౌలగాని వెంకయ్య, అన్నెపాగ రమేష్, చిరంజీవి, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు తదిరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన

కొణతాలపల్లి(వీరులపాడు): అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని నాని నిధులు రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనాల నిర్మాణాల వల్ల చిన్నచిన్న కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహించుకునే వీలుంటుందన్నారు. అనంతరం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, సర్పంచ్ నంద్రు సౌజన్య, ఉప సర్పంచ్ అయిలూరి నర్సిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అయిలూరి వెంకట్రావమ్మ, గాంధీ, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రమాదేవి, పక్కన ఎంపీడీవో చెన్నారావు తదితరులు

వాహన చోదకులు నిబంధనలు పాటించాలి

ఏసీపీ జనార్ధన్ నాయుడు



నందిగామలో వాహనాల రికార్డులను పరిశీలిస్తున్న పోలీసులు

నందిగామ: వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఏసీపీ జనార్ధన్ నాయుడు అన్నారు. పట్టణంలోని గాంధీ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేశారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ లైసెన్స్ ఉండి తీరాలన్నారు. ఇన్‌స్పెక్టర్ హనీష్, ఎస్‌ఐ పండు దొర, ట్రాఫిక్ ఎస్‌ఐ నరేష్ పాల్గొన్నారు.

టీహెచ్‌ఆర్ కిట్ల పంపిణీ



కొత్తపేటలో సంపూర్ణ పోషణ కిట్లను అందుకున్న లబ్ధిదారులతో సర్పంచి సునీత



అనుమంచిపల్లిలో సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీత్రివేణి



వత్సవాయిలో లబ్ధిదారులతో సీడీపీవో లక్ష్మీభార్గవి, సర్పంచ్ సీతమ్మ తదితరులు

కంచికచర్ల : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని సర్పంచి ప్రత్తిపాటి సునీత అన్నారు. మండలంలోని కొత్తపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు టేక్ హోం రేషన్ కిట్లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ముప్పాళ్ల బేబి, గుదే కాత్యాయిని ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వత్సవాయి : గర్భిణులు, బాలింతలకు నేరుగా ఇంటికే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తామని సీడీపీవో లక్ష్మీభార్గవి తెలిపారు. శుక్రవారం వత్సవాయిలో లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. ఈ కిట్లలో బియ్యం 3 కేజీలు, కేజీ కందిపప్పు, రాగిపిండి కేజీ, బెల్లం, ఖర్జూరాలు, చిక్కీలు 250 గ్రాములు చొప్పున, నెలకు 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సీతమ్మ, సూపర్‌వైజర్లు బీబీజాన్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): మండలంలోని గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు సర్పంచ్ పానుగంటి లక్ష్మీత్రివేణి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దుర్గాదేవి, గ్రామ జీఎంఎస్‌కే అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉషారాణి, జరీనా, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దు

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



విష్ణుప్రియనగర్‌లో అక్రమ లేఅవుట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కౌన్సిలర్లు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో ప్లాట్లు కొనేవారు వాటికి మున్సిపాలిటీ అనుమతులు ఉన్నాయా లేదా అని తనిఖీ చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక 31వ వార్డులోని విష్ణుప్రియనగర్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన లే అవుట్‌ను కౌన్సిలర్లతో కలసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అక్రమ లేఅవుట్లను ఉపేక్షించేది లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటుచేసిన యజమానులకు నోటీసులు పంపాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్లాట్లు కొనుగోలు చేసే వారు అనుమతులు ఉన్నాయా లేదా తనిఖీ చేసుకోవాలి. కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రావు, వట్టెం మనోహర్, పందుల రోశయ్య, డీఈ శివకోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సులతో ఉపాధి



కంచికచర్ల : పారా మెడికల్ కోర్సులు పూర్తయిన విద్యార్థులందరికీ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కొలువులు పుష్కలంగా ఉంటాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రావణ్‌కుమార్ అన్నారు. స్థానిక కేవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం పారా మెడికల్ కోర్సులను ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించే జగనన్న విద్యా దీవెనతో కోర్సులను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. కళాశాల టెక్నికల్స్ అజయ్‌కుమార్, జాఫర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలనకు సహకరించాలి

తహసీల్దార్ శంకరబాబు




కంచికచర్ల : ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమానికి గ్రామాల్లోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తహసీల్దార్ పబ్బూరి శంకర బాబు పేర్కొన్నారు. మండలంలోని గండేపల్లి, కీసర, వేములపల్లి, కంచికచర్ల, గొట్టుముక్కల, మోగులూరు, పరిటాల తదితర గ్రామాల్లో శుక్రవారం ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని బీఎల్‌ఓలు చేపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలనే తలంపుతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బీఎల్‌ఓలు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి విరాళం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ఏలూరురోడ్డులో నిర్మిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం భవన నిర్మాణానికి ప్రవాసభారతీయుడు దొడ్డ సురేష్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన మానవత డైరెక్టర్ జన్యావుల సత్యనారాయణ ద్వారా ఆయన పంపించారు. దీంతో శుక్రవారం మానవత జిల్లా అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావుకు ఎన్‌ఆర్‌ఐ సురేష్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని జన్యావుల సత్యనారాయణ అందజేశారు. మానవత సంస్థకు విరాళాలు అందిస్తున్న దాతలను మారుబోయిన అభినందించారు. మానవత హనుమాన్‌జంక్షన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కూరెళ్ల సుబ్బాచారి, కళ్లేపల్లి నారాయణరావు, సీనియర్ సభ్యులు నాగాని కొండలరావు, పొట్లూరి శేషాచలం, వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు, దయాల ప్రభాకరరావు, గంటా ఇందిరాదేవి పాల్గొన్నారు.

కూరగాయలతో ఆరోగ్యం



చంద్రగూడెం(మైలవరం): ప్రతి ఒక్కరూ సహజ సిద్ధంగా పండించిన కూరగాయలతో ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విజయకుమారి తెలిపారు. అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మైలవరం మండలం చంద్రగూడెంలోని రైతు చక్రధర్ పండించిన నవధాన్యాల పంటను పరిశీలించారు. రసాయనిక ఎరువులతో పండించిన కూరగాయలు, ఆకు కూరలు తినకుండా, తమ ఇంట్లోనే సహజ సిద్ధంగా పండించిన కూరగాయలు, ఆకు కూరలు తిని ప్రతి మహిళా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మైలవరం మండలం చంద్రగూడెంకు చెందిన దేవరకొండ చక్రధర్ పండించిన ప్రీ మాన్‌సూన్ అండ్ డ్రై సోయింగ్ పొలాన్ని పరిశీలించి పంట కోత ప్రయోగం చేశారు. అనంతరం దాసుళ్లపాలెం గ్రామానికి చెందిన వెంకయ్య 20సెంట్ల పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆకు కూరలు పండించేందుకు ముందుకు రావడంతో 18 రకాలు పంటలు వేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది అంజిరెడ్డి, రవి, సింధు, బెంజమన్, ఇన్‌చార్జి శాంతికుమారి పాల్గొన్నారు.

ఆత్మీయ స్వాగతం



ఆప్కాబ్ వజ్రోత్సవం సందర్భంగా విజయవాడ పర్యటనకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు

విద్యుత్ సరఫరాలో లోపాలను సరిచేయండి

మండల సమావేశంలో ఎంపీపీ కొలుసు రమాదేవి



మాట్లాడుతున్న ఎంపీపీ రమాదేవి, పక్కన ఎంపీడీవో చెన్నారావు తదితరులు

వత్సవాయి : గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో జరుగుతున్న లోపాలను తక్షణమే సరిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కొలుసు రమాదేవి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మండల స్థాయి అధికారులు తమ శాఖలలో జరుగుతున్న పనుల వివరాలను సమావేశం ముందు ఉంచారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం జరుగుతుందని కనీసం గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు సమాధానం చెప్పేవారే లేకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఇరవై రోజులుగా గ్రామాల్లో మంచినీటి సరఫరా లేదని మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని సభ్యులు తెలిపారు. హౌసింగ్ బిల్లులు రావడంలేదని సభ్యులు అడగ్గా బిల్లులు కోసం ప్రతిపాదనలు పంపినట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, వైస్ ఎంపీపీలు కాటేపల్లి రవిరామలక్ష్మి, కొలికపోగు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సీహెచ్ చెన్నారావు, పీఆర్ ఏఈ సుందరరామయ్య, ఎంఈవో ఎల్.నాగరాజు, ఏవో వి.రవికుమార్, హౌసింగ్ ఏఈ చిదంబరేశ్వరరావు, పంచాయతీ ఈవో షేక్ ఇమామ్‌సాహెబ్, సర్పంచులు భూక్యా సీతమ్మ, కొట్టె నగేష్, ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

రాజన్న ఉచిత భోజనానికి దాతల సాయం



బియ్యం అందజేస్తున్న బంగారం, వెండి నగల వర్తక సంఘం ప్రతినిధులు

జగ్గయ్యపేట అర్బన్: స్థానిక 30వ వార్డులోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి శుక్రవారం పలువురు దాతలు సహకారం అందజేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక వెండి, బంగారం నగల వర్తక సంఘం తమ వంతు సహాయంగా 2.5 క్వింటాళ్ల బియ్యం, షేక్ జాఫర్ 500 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను వితరణగా అందజేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సమారు 700 మందికి పైగా భోజనం చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు, కంట్రాక్టర్ జీవీడి. ప్రసాద్ పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో డ్రెయిన్లు నిర్మిస్తాం

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



శంకుస్థాపన కార్యక్రమంలో చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

జగ్గయ్యపేట అర్బన్: ప్రాధాన్యతా క్రమంలో అన్ని వార్డుల్లో అవసరమైన చోట్ల డ్రెయిన్లు నిర్మిస్తామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక 6వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు డ్రెయిన్లకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సహకారంతో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. 11వ వార్డులో డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న కొరకూటి రాములు అనే వ్యక్తికి వైఎస్సార్ పెన్షన్ కింద రూ.10 వేలు మంజూరు కాగా, చైర్మన్ అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నాయకులు దువ్వల రామకృష్ణ, కొరకూటి సైదులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కళాశాల టాపర్ మేఘనకు గోల్డ్ మెడల్ అందజేస్తున్న ప్రసాదరాజు, యాజమాన్యం

కంచికచర్ల: పరిటాల అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ అటానమస్ బ్యాచ్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కే రామ్మోహన్‌రావు మాట్లాడుతూ, రెండవ అటానమస్ బ్యాచ్ నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే జరుపుకున్నామన్నారు. ముఖ్యఅతిథి కాకినాడ జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్య పూర్తిచేసుకున్న విద్యార్థులు దేశానికి ఉపయోగపడే సాంకేతికతను పరిశోధించాలన్నారు. మానవతా విలువలు, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని కోరారు. కళాశాల చైర్మన్ కే రమేష్‌బాబు మాట్లాడుతూ 2019–23 అటానమస్ రెండవ బ్యాచ్‌లో 374 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పట్టా పొందారని, వీరందరికీ ప్రొవిజనల్ సర్టిఫికెట్లు కూడా అందజేస్తామన్నారు. ప్లేస్‌మెంట్స్‌లో 234 ప్రొడక్ట్ డవలప్‌మెంట్ ఆఫర్స్‌తో 6.5 లక్షల అత్యధిక వార్షిక వేతనంతో సత్తా చాటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శశిధర్, కళాశాల సీఈఓ డాక్టర్ కే సాయి మనోజ్ మాట్లాడారు. 2019–23 బ్యాచ్ కాలేజీ టాపర్ సీఎస్‌సీ బ్రాంచి కే మేఘన, మరో ఐదుగురికి కళాశాల యాజమాన్యం గోల్డ్‌మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. బోస్క్ కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ జాన్ రాబర్ట్, అకడమిక్ డైరెక్టర్ పీ చిరంజీవి, హెచ్‌ఓడీ డీ పవన్‌కుమార్, పలు విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నందిగామ డివిజన్
79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)
Office mail : sakshiads@gmail.com